తెలంగాణ చరిత్రకు బీజేపీ వక్రభాష్యం

హైదరాబాద్ విలీన దినోత్సవ సభలో రైతు నేత మల్లారెడ్డి

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనమైన రోజును విమోచన దినం అంటూ తెలంగాణ చరిత్రకు బీజేపీ వక్రభాష్యం చెబుతోందని రైతు సంఘం నాయకుడు సారంపల్లి మల్లారెడ్డి విమర్శించారు. పోరాట చరిత్రకు మతం రంగు పులమడం పూర్తిగా సంకుచితమని అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన హైదరాబాద్ విలీన దినోత్సవ సభలో మల్లారెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోనే ఐదేళ్ల పాటు నిర్విరామంగా సాగిన యుద్ధం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మాత్రమేనని తెలిపారు. యువతరం వాస్తవ చరిత్రను తెలుసుకొని, మహనీయుల త్యాగాలను గౌరవించాలని కోరారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం విశ్రాంత ప్రొఫెసర్ ఇనుకొండ తిరుమలి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని అణచివేయాలన్న వ్యూహంలో భాగంగా హైదరాబాద్ రాష్ట్రం మీద నెహ్రూ ప్రభుత్వం సైనిక చర్య ప్రయోగించిందని నాటి ఘటనలను విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ కవి నందిని సిధారెడ్డి రచన, నర్తకి ఇందిరా పరాశరం దర్శకత్వంలో ప్రదర్శించిన 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు ఆయాచితం శ్రీధర్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్. వినయకుమార్, సభ్యుడు బుచ్చిరెడ్డి, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ఆర్‌కు వంశీ, ఇట్‌క్లా సన్మానం

చిక్కడపల్లి, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక, సినీ కార్యక్రమాలను దశాబ్దాల కాలంగా నిర్వహిస్తున్న మాజీ ఎంపీ టి.సుబ్బరామిరెడ్డిని ఇట్‌క్లా అంతర్జాతీయ సంస్థ వ్యవస్థాపకులు డా.కె.ధర్మారావు బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా సుబ్బరామిరెడ్డికి స్వర్ణగిరి వెంకటేశ్వరస్వామివారి శేషవస్త్రం బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కవి డా.ఎంకే. రాము పాల్గొన్నారు.



సుబ్బరామిరెడ్డిని సన్మానిస్తున్న ధర్మారావు, ఎంకె రాము

నేడు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

చిక్కడపల్లి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): గాంధీనగర్ డివిజన్ జవహర్ నగర్‌లోని ముషీరాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఉదయం 10.30 గంటలకు షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తామని బీఆర్ఎస్ మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్ తెలిపారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని ఆయన పేర్కొన్నారు.

ఓటరుగా పేర్లు నమోదు చేసుకోవాలి

చిక్కడపల్లి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి):18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ బీసీ విభాగం గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు గడ్డమీది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో త్వరలో జరిగే ఉపఎన్నిక నేపథ్యంలో కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవాలన్నారు. షేక్‌పేట డివిజన్ పార్టీ ఇన్‌చార్జ్‌లు ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ నేతృత్వంలో జరుగుతున్న ఓటరు నమోదు ప్రక్రియను బుధవారం గడ్డమీది శ్రీనివాస్ తదితర నేతలు పరిశీలించారు.

కోఆప్టెక్స్‌లో రిబేట్‌పై చేనేత వస్త్రాలు లభ్యం

చిక్కడపల్లి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): తమిళనాడు ప్రభుత్వం ఆధీనంలో ఆర్టీసీక్రాస్‌రోడ్‌లో నిర్వహిస్తున్న కోఆప్టెక్స్ వస్త్ర షోరూమ్‌లో దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకుని చేనేత వస్త్రాలపై 30 శాతం రిబేట్‌పై అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు షోరూమ్ ఇన్‌చార్జి ఎ.వీరయ్య తెలిపారు. బుధవారం మధ్యాహ్నం ఆయన షోరూమ్‌లో విలేకరులతో మాట్లాడారు. తమిళనాడు ప్రభుత్వం ఆధీనంలో నిర్వహించబడుతున్న ఈ షోరూమ్‌ను ఈ ఏడాది మార్చిలో ఆధునికీకరించి తమిళనాడు చేనేతశాఖ మంత్రితో ప్రారంభించామని వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వీరయ్య కోరారు.

బీసీ బిల్లు మోదీతోనే సాధ్యం: ఆర్.కృష్ణయ్య



బీసీ భవన్‌లో ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన కేక్ కట్ చేస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య బీసీ సంఘాల ప్రతినిధులు

రాంనగర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): పార్లమెంటులో బీసీ బిల్లు ఆమోదం ప్రధాని నరేంద్రమోదీతోనే సాధ్యమవుతుందని త్వరలో ఈ శుభవార్తను వింటారని ఆశిస్తున్నట్లు బీజేపీ ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. బుధవారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ పుట్టిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల ప్రతినిధులు పగిళ్ల సతీష్, జి.రాజ్‌కుమార్, మణికంఠ, మోదిరాందేవ్, సి.రాజేందర్, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

మహ్మద్ ప్రవక్త బోధనలు ఐక్యతకు దోహదం

ముషీరాబాద్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మహ్మద్ ప్రవక్త బోధనలు ప్రజల్లో ఐక్యతను, శాంతిని బోధిస్తాయని బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ అన్నారు. మహ్మద్ ప్రవక్త జయంతి సందర్భంగా ముషీరాబాద్‌లోని పఠాన్‌బస్తీలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సయ్యద్ సర్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు జైసింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీధర్‌రెడ్డి, ఆకుల అరుణ్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు శివముదిరాజ్, దీన్‌దయాల్‌రెడ్డి, డివిజన్ నాయకులు టెంట్ హౌస్ శ్రీనివాస్, జావిద్‌ఖాన్, జాఫర్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలందిస్తేనే సమాజంలో గుర్తింపు

ముషీరాబాద్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించినప్పుడే సమాజంలో ప్రత్యేక గుర్తింపు, స్థానం లభిస్తుందని నారాయణగూడ జలమండలి జీఎం శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ముషీరాబాద్‌లోని రిజర్వాయర్‌లో పనిచేసిన జంగయ్య, వెంకటేష్ ఉద్యోగ విరమణ పొందారు. దీంతో బుధవారం నిర్వహించిన సత్కార కార్యక్రమానికి శ్రీధర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం మోహన్‌రాజ్, సెక్షన్‌మేనేజర్‌లు సురేష్, శివసాయి, జీవనజ్యోతి, జలమండలి యూనియన్ నాయకులు లక్ష్మణ్, శంకరయ్య, విఠల్, జాఫర్, మహ్మద్ షాహెద్ పాల్గొన్నారు.



జలమండలిలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన జంగయ్య, వెంకటేష్‌ను సన్మానించిన జలమండలి జీఎం శ్రీధర్‌రెడ్డి, డీజీఎం మోహన్‌రాజ్

విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవం

రాంనగర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని సుందరయ్య పార్కు విశ్వకర్మ వాకర్స్ మిత్రబృందం ఆధ్వర్యంలో బుధవారం బాగ్‌లింగంపల్లిలోని మదర్‌డైరీ పార్కులో విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం జరిగింది. నిర్వాహకులు రవీంద్రాచారి విశ్వకర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్, కార్పొరేటర్ కె.రవిచారి, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఉపేంద్ర, బీఆర్ఎస్ యువజన నాయకులు ముఠా జైసింహతో పాటు వివిధ పార్టీ నేతలు, విశ్వకర్మ ప్రతినిధులు జానయ్యాచారి, సుధాకర్‌చారి తదితరులు పాల్గొన్నారు.



గాంధీభవన్‌లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి నాగభూషణం తదితరులు



సివిల్ సప్లై సర్కిల్ 6 కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఏఎస్ఓ దీప్తి, సివిల్ సప్లై అధికారులు



సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో జరిగిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాంనగ్ కార్పొరేటర్ కె రవిచారి, బీజేపీ నేతలు



రక్తదానం చేసిన బీజేవైఎం నగర కార్యదర్శి శక్తిసింగ్‌ను అభినందిస్తున్న కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తదితరులు

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



జాతీయ జెండాను ఆవిష్కరించిన సిటీ సెంట్రల్ లైబ్రరీ కార్యదర్శి పొట్లూరు పద్మజ తదితరులు

ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజాపాలన వేడుకలు

చిక్కడపల్లి, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. హిమాయత్‌నగర్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంధ్యారాణి, సివిల్‌సప్లై సర్కిల్6 కార్యాలయంలో ఏఎస్ఓ దీప్తి, ముషీరాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాణా ప్రతాప్‌సింగ్ జాతీయ జెండాలను ఎగురవేశారు. గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్రప్రధాన కార్యదర్శి జి.నాగభూషణం రాష్ట్రఅధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. చిక్కడపల్లి సిటీసెంట్రల్ లైబ్రరీలో నిర్వహించారు. హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పొట్లూరు పద్మజ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలితంగానే తెలంగాణ ఏర్పడిందన్నారు. సిటీసెంట్రల్ లైబ్రరీ గ్రేడ్-1 గ్రంథపాలకురాలు సుబ్బలక్ష్మి, సిబ్బంది వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీరామ్‌మోహన్, వెంకటేష్ యాదవ్, మహేష్, కృష్ణారెడ్డి, పాఠకులు, పోటీపరీక్షల అభ్యర్థులు పాల్గొన్నారు.



రాంగనగర్ గుండులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న అడిక్‌మెట్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్ తదితరులు



పటేల్‌నగర్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న అంబర్‌పేట డివిజన్ బీజేపీ అధ్యక్షుడు నరేష్‌గౌడ్, నాయకులు



ఇందిరానగర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన బీజేపీ భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు రాజశేఖర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నేత తదితరులు

ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో జాతీయ పతాకాల ఆవిష్కరణ

రాంనగర్, అంబర్ పేట సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు జాతీయ పతాకాలను ఎగురవేశారు. రాంనగర్ డివిజన్‌లో కార్పొరేటర్ కె.రవిచారి, అడిక్‌మెట్ డివిజన్‌లో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్, బాగ్‌లింగంపల్లిలో బీజేపీ రాంనగర్ అధ్యక్షుడు గడ్డం సతీష్ జాతీయపతాకాలను ఎగురవేశారు. అంబర్‌పేట పటేల్‌నగర్‌లో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు నరేష్‌గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదానం చేసిన బీజెవైఎం నగర కార్యదర్శి శక్తిసింగ్‌ను కేంద్ర కల్చరల్ శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అభినందించారు. ఇందిరాపార్కు చౌరస్తాలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు సలంద్రి దిలీప్‌యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ ఎగురవేశారు. తెలంగాణ న్యాయవాదుల జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను తెలంగాణ పంచాయితీ రాజ్ ట్రిబ్యునల్ మాజీ సభ్యుడు, తెలంగాణ న్యాయవాదుల జేఏసీ కో కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. సర్దార్ వల్లభాయి పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.గౌతంరావు, సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్‌రెడ్డి తదితరులు



నింబోలి అడ్డ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ యాదవ్ తదితరులు



అశోక్‌నగర్ సర్కిల్ వద్ద జాతీయ జెండాను ఎగురవేసిన బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటు జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్, నాయకులు



కవాడిగూడ న్యాయవాదుల జేఏసీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసిన తెలంగాణ న్యాయవాదుల జేఏసీ కో కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, న్యాయవాదులు



ముషీరాబాద్ బీజేపీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ సుప్రియా నవీన్ గౌడ్



ఇందిరాపార్కు చౌరస్తాలో జాతీయ జెండాను ఎగురవేసిన ఎంపీ లక్ష్మణ్, బీజేపీ నేతలు విజయలక్ష్మి తదితరులు

ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారించాలి : ఎమ్మెల్యే

ముషీరాబాద్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రజల ఆరోగ్యం పట్ల దృష్టిసారించాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ సూచించారు. బుధవారం ఆరోగ్యమహిళ, శక్తివంతమైన కుటుంబం పేరిట కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకంలో భాగంగా ముషీరాబాద్, భోలక్‌పూర్ ప్రభుత్వపట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం (యూపీహెచ్‌సీ)లలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాలను ఎమ్మెల్యే, అంబర్‌పేట క్లస్టర్ డాక్టర్ పద్మజ, యూపీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ మనోజ్‌రెడ్డి, డాక్టర్ సంజూసుధతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపాల్ మాట్లాడుతూ.... నియోజకవర్గంలోని ఆరు యూపీహెచ్‌సీలలో 14రకాల వ్యాధులకు ప్రముఖ డాక్టర్లతో వైద్యపరీక్షలు నిర్వహించేందుకు ప్రత్యేక వైద్యశిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 24వ తేదీ వరకు ఈ శిబిరాలలో వైద్యపరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు కూడా ఉచితంగా అందజేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, సీనియర్ నాయకులు శివముదిరాజ్, ముచ్చకుర్తి ప్రభాకర్, పూసగోరక్‌నాథ్, రహీం, టెంట్‌హౌస్ శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్, ఆసుపత్రి పీహెచ్ఎన్‌లు ఫెల్లిస్, కళావతి పాల్గొన్నారు. భోలక్‌పూర్‌లోని రంగానగర్‌లో బైబిల్ హౌస్ యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఐశ్వర్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ వనిత, ఏఎన్ఎంలు లక్ష్మీబాయి, సునీత, లత పాల్గొన్నారు.



వైద్యశిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ముఠా గోపాల్

దినేష్ ఆచూకీ తెలుసుకోవాలని ధర్నా

ముషీరాబాద్, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్ వినోబానగర్ నాలాలో కొట్టుకుపోయిన దినేష్ ఆచూకీ నాలుగురోజులైనా లభించలేదు. దీంతో అతని కుటుంబ సభ్యులు, ఎంఆర్‌పీఎస్ నాయకులు సంయుక్తంగా పార్శిగుట్ట చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి, రాస్తారోకో చేశారు. అధికారుల నిర్లక్ష్యం వహించాలి, దినేష్ కుటుంబాన్ని ఆదుకోవాలి, దినేష్ ఆచూకీ వెంటనే తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీసర్కిల్-15 డీఎంసీ రామానుజుల రెడ్డి ధర్నా చేస్తున్న వారితో మాట్లాడారు. కలెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్‌తో మాట్లాడి దినేష్ కుటుంబానికి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్, నాయకులు సత్యనారాయణ బాబు, శివప్రసాద్, విజయ పాల్గొన్నారు.

దోమలగూడ సీఐ శ్రీనివాస్‌రెడ్డి బదిలీ

కవాడిగూడ, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): దోమలగూడ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి బదిలీ అయ్యారు. 2023లో దోమలగూడ పోలీస్‌స్టేషన్ ఏర్పడిన నాటి నుంచి దాదాపు రెండున్నర సంవత్సరాల పాటు ఇన్‌స్పెక్టర్‌గా కొనసాగారు. సాధారణ బదిలీలలో భాగంగా నగర పోలీస్ కమిషనర్ సీవీ.ఆనంద్ నగరంలో ఉన్న వివిధ పోలీస్ స్టేషన్‌లలో పనిచేసే 50 మంది ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేశారు. ఈ బదిలీలలో భాగంగా దోమలగూడ పోలీస్‌స్టేషన్‌లో సీఐగా విధులు నిర్వహిస్తున్న దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని స్పెషల్‌బ్రాంచ్(ఎస్‌బీ) సీఐగా బదిలీ అయ్యారు. ఎస్‌బీలో సీఐగా పనిచేస్తున్న మహ్మద్ అంజద్‌అలీని దోమలగూడ సీఐగా బదిలీ చేస్తూ సీపీ సీవీ.ఆనంద్ ఉత్వర్వులు జారీ చేశారు. అదేవిధంగా దోమలగూడ పోలీస్‌స్టేషన్‌లో డీఐగా విధులు నిర్వహిస్తున్న మల్లేషంను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

పెరిగిన పోలింగ్ బూత్‌లు



మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్ రామానుజుల రెడ్డి

రాంనగర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల కమిషన్ ఇచ్చిన నజరీనక్ష ప్రకారం ముషీరాబాద్ నియోజకవర్గంలో 30పోలింగ్ బూతులు పెరిగాయని ముషీరాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రామానుజులు రెడ్డి తెలిపారు. బుధవారం సర్కిల్ కార్యాలయంలో నజరీ నక్ష, పెరిగిన పోలింగ్ బూతులు ఇతర అంశాలపై అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నియోజకవర్గంలో 274 పోలింగ్ బూత్‌లు ఉన్నాయని, ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం మరో 30 పోలింగ్ బూతులు పెరిగాయని తెలిపారు. మొత్తం 304 పోలింగ్ బూతులకు అన్ని రాజకీయ పార్టీలు బూత్‌లెవల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ తరఫున మాజీ కార్పొరేటర్ వాజిద్ హుస్సేన్, అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు తిరుమల్, బీజేపీ తరఫున బీజేపీ ముషీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ రమేష్‌రాం, బీఆర్ఎస్ తరఫున ఆ పార్టీ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్‌గుప్తా, సీపీఐ తరఫున వెంకటస్వామి, సీపీఎం నాయకులు వెంకటేష్, రమేష్ తోపాటు ఏఎంసీ ప్రవీణ్ చంద్ర, అధికారులు భీమ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

స్వస్త్ నారీ శక్తి కుటుంబ అభియాన్ ప్రారంభం



బాగ్‌అంబర్‌పేటలోని యుపీహెచ్‌సీలో బుధవారం స్వస్తనారీ శక్తివంతమైన కుటుంబ అభియాన్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మావెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ఈకార్యక్రమం ఈనెల 17 నుంచి అక్టోబరు 2వరకు జరుగుతాయని తెలిపారు. డాక్టర్ పద్మజ, డాక్టర్ హరిశ్రీ, డాక్టర్ స్వేచ్ఛ తదితరులు పాల్గొన్నారు. - రాంనగర్

సీఎంఆర్ఎఫ్ పేదలకు ఎంతో మేలు

గోల్నాక, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): సీఎం సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్)ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం పేదలకు, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, ఈ సహాయంతో వారు మెరుగైన వైద్య చికిత్సలు పొందుతున్నారని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. బుధవారం గోల్నాక తులసీనగర్‌కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్ కింద 45 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.16,65,000 చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు భూపతి లక్ష్మణ్, వై.బుచ్చిరెడ్డి, బి.నర్సింగ్‌రావుయాదవ్, యూసూఫ్‌షరీఫ్, పాక ధర్మేందర్, సింగజోగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహానేత ప్రధాని మోదీ: ఎంపీ

చిక్కడపల్లి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): భారతదేశాన్ని ప్రపంచపటంలో గొప్పగా నిలిపిన మహానేత ప్రధాని నరేంద్రమోదీ అని బీజేపీ ఓబీసీమోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డా.కె.లక్ష్మణ్ అన్నారు. నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని బుధవారం బీజేపీ గాంధీనగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు రత్నసాయిచంద్ తదితర ఆ పార్టీ నేతలు అశోక్‌నగర్‌లో డా.లక్ష్మణ్‌ను కలిశారు. నరేంద్రమోదీ తదితర జాతీయ మహనీయుల చిత్రాలతో కూడిన చిత్రపటాన్ని ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు సాయికృష్ణయాదవ్, కౌండిన్యప్రసాద్, అభి తదితరులు పాల్గొన్నారు.



అడిక్‌మెట్‌లో రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, జి.భరత్‌గౌడ్, సాయికృష్ణయాదవ్ తదితరులు

ప్రధాని పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి

రాంనగర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): భారత ప్రధాని నరేంద్రమోదీ 11 ఏళ్ల పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని, ప్రజలందరూ ఆయన నాయకత్వాన్ని బలపర్చారని ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ సూచించారు. ప్రధాని నరేంద్రమోదీ 75వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బీజేపీ అడిక్‌మెట్ డివిజన్, పీవీ.నరసింహారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాంనగర్ గుండు చౌరస్తాలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. బీజేపీ డివిజన్ అధ్యక్షుడు సాయికృష్ణయాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని డాక్టర్ లక్ష్మణ్, బీజేపీ సికింద్రాబాద్ మహాకాళి జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం వారికి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బండారు విజయలక్ష్మి, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆర్.శేషసాయి, నాయకులు పూసరాజు, రమేష్‌రాం, కౌండిన్య ప్రసాద్, నరేష్, ప్రభాస్ ప్రదీప్, చంద్రశేఖర్, సాయిలు, శ్యామ్, జనార్దన్‌రెడ్డి, కిషోర్, జగదీష్ పాల్గొన్నారు.

రాంనగర్ డివిజన్ ఆధ్వర్యంలో..

రాంనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు గడ్డం సతీష్ ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి చౌరస్తాలో ప్రధాని మోదీ పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, బీజేపీ మహాకాళి జిల్లా అధ్యక్షుడు జి.భరత్‌గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పార్థసారథి, జైపాల్‌రెడ్డి, గడ్డం నవీన్, పూసరాజు, కలకోట అరుణ్, జమాల్‌పురి నందు, జ్యోతి, నాయకులు పాల్గొన్నారు.